కథ

# అందం

''నాకు నచ్చలేదు, ఈ సంబంధం క్యాన్సిల్ చేయండి'' ముక్కుసూటిగా చెప్పింది మాధవి.

''అతనికేం తక్కువయిందే! బ్రహ్మాండమైన సంబంధం. మనం తల తాకట్టు పెట్టి వెయ్యేళ్లు తపస్సు చేసినా అంత గొప్ప సంబంధం తెచ్చుకోలేం. ఏ పూర్వ జన్మ సుకృతం వల్లనో వాళ్లే వెతుక్కుంటూ మనింటికి వచ్చారు'' లబలబ వాపోయాడు ఆమె తండ్రి నరహరి.

''మాధవీ! రోజు రోజుకు నీకు మొండితనం ఎక్కువైపోతున్నది. ఏదో ఆడపిల్లవని నీ మాటకు ఎదురు చెప్ప కుండా అల్లారుముద్దుగా పెంచితే-ఈరోజు మాకు తలవంపులు తెస్తున్నావు!'' నిష్టూరంగా అంది లక్ష్మిదేవమ్మ.

''థాంక్స్! కానీ నచ్చని సంబంధం ఎలా చేసుకోను?''

''ఎందుకు చేసుకోకూడదు. మీ నాయన నాకు నచ్చాడని చేసుకున్నానా? ఎవడో ఒక గొట్టంగాడు అయితే చాల్లే అని నాన్న చెబితే ఈయన్ని చేసుకోలేదా? నాకు దేవానంద్ లాంటి వాడిని చేసుకోవాలని వుండేది. కానీ మనం నర్గీస్‌లాగా లేం కదా!'' చెప్పింది తల్లి.

''నిజమే! నువ్వు అందంగా వుండవు. మనం అని నన్ను ఎందుకు కలుపుకుంటావు. నీ కాలం వేరు, నా కాలం వేరు. నా పర్సనాలిటీ వేరు. నీది వేరు. నీ అందం వేరు. నా అందం వేరు'' గర్వంగా చెప్పింది మాధవి.

''అందం! అందం! ఏం కొరుక్కు తింటార్రా? అందం శాశ్వతమా?'' తండ్రి మండిపడ్డాడు.


''మరి డబ్బు శాశ్వతమా?'' మాధవి అడిగింది.

''ఆ! ఉన్నంతలో అదే శాశ్వతం. ఇంకా పల్లీ కూడపెడుతుంది'' తండ్రి చెప్పాడు.

''డబ్బుంటే సుబ్బమ్మనే సుబ్బలక్ష్మిగారు అని గౌరవిస్తారు'' తల్లి చెప్పింది.

''కాదంటం లేదు. అందుకని అయోగ్యుల్ని చేసుకోవాల్సిన ఖర్మ నాకు పట్టలేదు. నేను 'యస్' అన్నానంటే ఎంతోమంది కాళ్ల మీద పడతారు. ఈ లోకంలో అందంకున్న విలువ ఇంక దేనికీ లేదు'' మాధవి గట్టిగా చెప్పింది.

''ఒసే.. మనం ఫ్యామిలీ లేడీసుమే. నువ్వు చెప్పే విలువ వేరే వ్యాపారం చేసేవాళ్లకు'' తల్లి తల బాదుకుంది.



''గులాబీ పువ్వు ఎక్కడున్నా విలువైందే. ఎక్కడున్నా గుబాళిస్తూనే వుంటుంది. ఫ్యామిలీ లేడీసు అయినా అందంగా ఉంటే ఆ కథే వేరు''

''నీ అహంకారమే నిన్ను సర్వనాశనం చేస్తుంది. పెద్దవాళ్లం చెబుతున్నాం విను. అయినా నువ్వు ఒప్పుకునేదేంటి.. మేము ఈ పెళ్లి జరిపిస్తాం'' తండ్రి కోపంగా చెప్పేశాడు.

''అట్లాగా! అయితే ఈ పెళ్లి జరిగేది నాక్కాదు, నా శవానికి!'' హెచ్చరించింది మాధవి.

మాధవి పట్టుదల వాళ్ల తల్లిదండ్రులకు తెలుసు.

''హు.. అదృష్టం అందలం ఎక్కిస్తూ వుంటే బుద్ధి బురదలోకి లాగుతుందని ఊరికే అన్నారా! రేపొద్దున్న నీ జీవితం ఏమైనా నాది కాదు బాధ్యత'' తేల్చి చెప్పేశాడు తండ్రి.

''ఆ! చూస్తూనే వున్నాగా... ముప్పయి దాటిన

వియోగి

అన్నయ్య గురించి మీరేం ఏ ంచుకుంటున్నారో వాడికి మంచి ఉద్యోగం ప్పించలేకపోయారు. పెళ్లి చేయలేకపోయారు దెప్పి పొడిచింది మాధవి.

''దానిలో మా తప్పేముంది... రికలు గుర్రాలయితే ఆశలు అంతస్తులు దా తే మేం ఏం చెయ్యగలం? వాడిని చదువు మాన ని మేం చెప్పలేదు. అల్లరి చిల్లరిగా తిరగమని ం చెప్పలేదు. బిటెక్కులు, యమ్‌టెక్కులు డి క్షన్‌లో పాసయినవాడికే ఉద్యోగాలు లేకపోతే ఇం ర్ తప్పిన మీ అన్నకు ఉద్యోగాలు ఎవరిస్తారు! అదీ గవర్నమెంటు ఉద్యోగం కావాలిట! అం మీ ఇద్దరూ తల్లిదండ్రులను నిందించి సర్వనా మైపోతారు'' శపించాడు తండ్రి.

ఇంతకీ కథ ఏంటంటే మాధవి అద్భుతమైన అందం! చూసిన వాళ్లంతా 'ఏమందం? ఏమందం? ఏమందం?' అని ర్యపోతారు. బంగారానికి తావి అబ్బినట్టు కాస్త దువు తెలివితేటలున్నాయి. కానీ సరియైన గైడె లేకపోవడం వలన మామూలు డిగ్రీ చేసింది అందం పైనే ఎక్కువ శ్రద్ధ కనపరచడం వలన చదువుకు తక్కువ సమయం కేటాయించేది. చదువు గురించి పెద్దగా సీరియస్సుగా తీసుకోలేదు కూడా.

నిజం చెప్పాలంటే ఆ ఇంట్లో చదువు వాతావరణం తక్కువ. తండ్రి మిత్రులతో పేకాడ్డం చేస్తాడు ఖాళీ సమయాల్లో. సీజనులో పొలం పనులలో మునిగిపోయి ఉంటాడు. తల్లి రామాయణ, భారత పఠనాల్లో హరికథా కాలక్షేపాలతో కాలం వెళ్లదీస్తుంది. ఇల్లు ఇరకటం, ఆలి మర్కటం లాగా రెండు గదుల కొంప! ఎప్పుడూ టీవీ ఆన్‌లో వుంటుంది... పైగా వచ్చేవాళ్లు పోయే వాళ్లు, చుట్టాలు, స్నేహితులు.

ఆమె అన్నయ్య నరసరాజుకు చదువు మీద కంటే, ఆటల మీద శ్రద్ధ ఎక్కువ. దాన్ని గమనించి తండ్రి ఆ రంగంలో దింపినా బాగుండేది. ఆయనకి అన్ని తెలివితేటలు, డబ్బులు లేవు. వారిది మధ్య తరగతి కుటుంబం. నరసరాజుకు ఆటలే కాకుండా డ్రామాల పిచ్చి కూడా జాస్తి. దానిలో చదువు అటకెక్కింది.

పెద్దయింతర్వాత ఉద్యోగాల కోసం నానా తిప్పలు పడుతున్నాడు. ఏదో చిన్నా చితకా పనులు చేస్తాడు. ఎక్కడా కుదురుగా ఉండలేడు. ముదిరిన బెండకాయ! ఎన్నో సంబంధాలు చూశాడు. నచ్చలేదు. ఇతనికి నచ్చిన సంబంధాల వారికి ఇతను నచ్చలేదు.

''నాకెలాగూ ఉద్యోగం లేదు. కాస్త మంచి గవర్నమెంటు ఉద్యోగం ఉన్న అమ్మాయిని చేసుకుంటాను'' అంటూ భీష్మించుకు కూర్చున్నాడు.

ఓ మాదిరి గవర్నమెంటు ఉద్యోగం చేసే అమ్మాయిలకు- ఇతను కంటికి ఆనే వాడు కాదు.

అప్పటికీ అతను అందం ఏం చేసుకుంటాంలే... కాలు, కన్ను, ముక్కు ఉంటే చాలనుకున్నాడు. కానీ అలా అవతలి వాళ్లు అనుకోవడం లేదు. ఉద్యోగం లేని అమ్మాయిల్ని పురుగుల్ని చూసినట్టు చూసేవాడు. కాస్త కట్నం ఎక్కువగా ఇస్తానన్నా కట్నం శాశ్వతం కాదు, మనకు ఏమీ మిగలదు. జీవితమంతా కష్టపడుతూ బ్రతకాలి అనుకుని తిరస్కరించేవాడు. అలా అతను మంచి ప్రాయంలో వున్నప్పుడు ఎన్నో సంబంధాలు తిరస్కరించాడు. ఇప్పుడు సంబంధాలు రావడం కష్టమైపోతున్నది. ఆ చుట్టుపక్కల వాళ్లందరికీ అతని పేరు తెలిసిపోయి- ఎవరన్నా అతన్ని చూడ్డానికి పోబోయినా కొందరు 'దండుగ' అని ముందే నిరుత్సాహపరిచేస్తున్నారు. అతనికి చేసుకునే ఉద్దేశం లేదని చెడగొడుతున్నాడు.

ఇంక మాధవికి నరసరాజుకు మధ్య పన్నెండేళ్ల అంతరం ఉంది. అన్నయ్య అంటే ఆమెకెంతో ఇష్టం. ప్రేమ! అతను అలా అయిపోవడానికి కారణం తల్లిదండ్రుల పెంపకలోపం అని ఆమె ప్రగాఢ విశ్వాసం! అందుకోసమే ముందు అన్నయ్యకు చెయ్యండి- ఆ తరువాత నాకు. అది న్యాయం అని తల్లిదండ్రులల మీద పోరాటం జరిపింది.

''వాడితో పెట్టుకుంటే నీకీ జన్మలో పెళ్లి కాదు, వాడు ఐరన్ లెగ్గు'' అంటూ తండ్రి అరిచేవాడు.

''మొగాడు ఎలాగైనా ఊరేగుతాడు. కానీ ఆడపిల్లకు వయసొచ్చిం తర్వాత పెళ్లి చెయ్యకపోతే మా మొహాన ఉమ్మేస్తారు. పొరపాట్న కాలు జారితే మేము ఆత్మహత్య చేసుకోవాల్సిందే!'' అని తల్లి ఆశీర్వదిస్తూ వుంటుంది.

''అలా జారేదాన్నయితే ఎప్పుడో జారేదాన్ని. నా వెంటపడని వాళ్లెవరు?'' అంటూ తేలిగ్గా తీసిపారేస్తుంది మాధవి.

ఆ మాట వాస్తవమే!

పదిహేనేళ్ల కుర్రాడి దగ్గర్నుండి, కాటికి కాళ్లు చాపుకున్న ముసిలాడి దాకా ఆమెను కన్నార్ప



## ఇమేజ్‌లో మార్పు!

సెక్సీ స్టార్‌గా ఇంత కాలంగా తనదైన ముద్ర వేసుకుంటూ వస్తోన్న మల్లికా షెరావత్‌కి ఇప్పుడిప్పుడే ఆ చట్రంలోంచి బయటపడే మార్గం దొరికిందంటున్నారు. సుభాష్ ఘయ్ లాంటి టాప్ డైరెక్టర్ చిత్రంలో నటించే చాన్స్‌తోపాటు దాదాపు ఇలాంటి ప్రముఖుల కొన్ని చిత్రాల్లో అవకాశాలు మల్లికను వెతుక్కుంటూ వస్తున్నాయి. దీంతో తన ఇమేజ్‌ని మార్చుకునే ప్రయత్నాల్లో వుందిట మల్లిక. హీరోయిన్‌గా తనదైన 'మంచి ఇమేజ్' కోసం కృషి చేస్తోందన్నమాట.

కుండా చూసేవాళ్లే! ఆమెను చూస ఆమె టీచర్లు, లెక్చరర్లే పాఠాలు చెప్పడంలో ౩డబడే వాళ్లు.

ఖరన్ లెగ్గు నరహరి కోసం చాలామం ఇంటికి వస్తూండే వాళ్లు. అతనికి ఎక్కడ లేని (ప ఖ్యత ఇచ్చేవాళ్లు. అదంతా తనను చూడ్డాదికేస తొంద ర్లోనే గ్రహించింది.

ఎదురింటి అంకుల్, పక్కింటి బాబ ప్, వెన కింటి తాతయ్యలు కూడా పేపరు కోస ని సీడీ కోసమని, ఏదో ఓ వంకతో ఒకసారన్నా ళ్లింటికి వచ్చి ఆమెను పలకరించి వెళుతూ వుండే ళ్లు.


'ఏ థింగ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జ య్ ఫర్ ఎవర్' అని కీట్స్ అన్నా, 'అందమె ఆనం ం' అని ఘంటసాల పాడినా అవన్నీ ఆ బ్రహ్మ సృ నీరాజ నాలే కదా!

కాలేజీలో అయితే ఆమె కనుసైగ క ం వెంప ర్లాడని కుర్రకారు ఉండేవారు కారు. ాధవికి కొన్ని సామెతలు బాగా వస్తాయి. అందుక ఆమెకు బాగా నచ్చిన సామెత 'అందిన ద ్ పళ్లు పుల్లన-అందని ద్రాక్ష పళ్లు తియ్య అని. అందుకే ఎవరికీ అందకుండా తప్పించ ు తిరుగుతూ వుండేది. అట్లాగని మడిగట్టుకుని కూర్చుంటే తనకు విలువ ఉండదు కాబట్టి అప్పుడప్పుడు ఓ చిరునవ్వు- ఓ క్రీగంటి చూపు విసురుతూ ఉండేది.

న్యూటన్ మొదటి చలన సూత్రం ఆమెకు బాగా నచ్చింది. ఎవరూ తన ఆకర్షణ పరిధి నుంచి తప్పించుకు పోకూడదు. అందరూ సూర్యుడి చుట్టూ గ్రహాల్లా వారివారి కక్ష్యల్లోనే పరిభ్రమిస్తూ ఉండాలి తన చుట్టూతా. ఆ చాకచక్యం ఆమెకు బాగా తెలుసు.

ఓ ముగ్గురు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఆమె తనను పెళ్లి చేసుకోలేదని అటువంటి వారి గురించి ఆమెకు ఇసుమంతయినా జాలిలేదు.

''అంత బలహీనులైతే మనమేం బాగుపడతాం. ఈరోజు నేను అందలేదని చేసుకుంటాడు. రేప్పొద్దున్న నేను అందినా- నాకంటే అందగత్తె దొరికితే ఆమె కోసం ఆత్మహత్య చేసుకోడని గ్యారంటీ ఏంటట? నింద లేంది బొంది పోదు. చావడానికి ఏదో ఒక కారణం ఉండాలి కాబట్టి నన్ను చూపించాడు అంతే!''



కొన్ని అద్భుతమైన సంబంధాలు- యువకులు ఆమె కరుణాకటాక్షాల కోసం వీక్షించి వీక్షించి విసుగు చెందారు కూడా. పద్ధతి ప్రకారం వారి తల్లి దండ్రుల ద్వారా పెళ్లిచూపులు వగైనా తంతు జరిపించినా కూడా, మాధవి అంగీకారం పొందలేకపోయారు.

ఆమె ఆంతర్యం ఎవరికీ అంతుబట్టదు. కానీ రాధ మటుకు ఓ మాట అంటుంది. రాధ ఆమెకు మంచి నేస్తం. ''తొందరపడి ఇతన్ని చేసుకుంటే రేప్పొద్దున్న ఇతని కంటే మంచి వరుడు వచ్చినప్పుడు మనం విచారించాల్సి వస్తుందిట''

''అయినా ఇప్పుడేం వయసు మించి పోయిందని పెళ్లిచేసుకోవడానికి? పెళ్లి పెళ్లి అంటూ ఈ మొగాళ్లు వెంటపడతారు. తర్వాత అస్సలు ఆగలేరు. పది నెలల్లో తల్లిని చేసేదాకా నిద్రపోరు. ఆ తర్వాత వారికి పెళ్లాం మీద మోజు తగ్గిపోతుంది. ఆడాళ్లకు కాన్పు అయితే అందం తగ్గిపోతుంది. ఇంక పిల్లా పీచు, వంట... అంటూ ఒకటే న్యూసెన్సు- ఇంక జీవితంలో సాధించేదానికి ఏమీ మిగలదు'' అంటూ మాధవి ఎక్కడో ఉపన్యాసం ఇవ్వగా విన్నది రాధ.

రాధ ఇప్పుడు ఇద్దరు పిల్లల తల్లి కూడా!

మాధవి తనను తిరస్కరించిందని తెలుసుకుని కిషోర్ బాబు లబలబలాడుతూ పరుగెత్తుకుంటూ వచ్చాడు నరహరి దగ్గరకు.

## తెలుగమ్మాయి సమీర

**తెలుగు అమ్మాయి అయినా కూడా ముంబాయిలో నివాసం కావడంతో హిందీ అమ్మాయిలానే వుండే సమీరా రెడ్డి నటించిన తొలి తెలుగు చిత్రం 'నరసింహుడు' పరాజయాన్ని చవిచూసింది. అయినా ఆమెకి మెగాస్టార్ చిరంజీవితో 'జై చిరంజీవ'లో కలిసి నటించే చాన్స్ వచ్చింది. ఈ సినిమా తర్వాత తెలుగులో తన కెరీర్ మంచి ఊపందుకుంటుందనే ఉత్సాహంతో సమీర వుందని ఆమె సన్నిహితులు అనుకుంటున్నారు. జూనియర్ ఎన్టీఆర్‌తో తన 'దోస్తీ' గురించిన వార్తలన్నీ గిట్టని వాళ్లు చేస్తున్న ప్రచారం మాత్రమే అని కొట్టిపారేస్తున్న సమీర- తెలుగు ప్రేక్షకుల్ని 'జై చిరంజీవ' ద్వారా ఎంతగా ఆకట్టుకుంటుందో చూద్దాం!**

''అంకుల్! ఇదేం న్యాయం! నేనేమన్నా కట్నం అడిగానా? కండీషన్లు పెట్టానా? అసలు మా అంతస్తు ఎక్కడ? మీ అంతస్తు ఎక్కడ? నాకు యాభై లక్షలు కట్నం ఇవ్వడానికి అమ్మాయిలు క్యూలో నిల్చున్నారు. అటువంటిది వారినందరిని కాదని, ఏమీ ఆశించకుండా మీ సంబంధం కోసం వచ్చానని చులకన అయిపోయానా?'' బాధగా అడిగాడు.

''బాబూ! మా అందరికీ యిష్టమే! దానికే లేదు'' లక్ష్మీదేవమ్మ బాధపడుతూ చెప్పింది.

''అదే ఎందుకని అడుగుతున్నా'' డబ్బుంటే చాలు అందరూ ఎగపడతారని అతని నమ్మకం.

''పుర్రెకో బుద్ధి-జిహ్వకో రుచి'' చెప్పాడు నరహరి.

''నాకేం తక్కువ? నా అంతస్తు, నా ఆస్తి, నా వ్యాపారం కొండమీద కోతినైనా కిందకు తెప్పిస్తాయి'' వాపోయాడు కిషోర్.


''ఇంకేం ఆ కొండ మీద కోతినే

చేసుకోండి. నాకోసం ఎందుకు దేబిరించడం?'' లోపల నుంచి బయటకు వస్తూ చెప్పింది మాధవి.

తలంటి పోసుకుని, జుత్తు వెనక్కి వదిలేసి- పట్టు చీరలో శ్రీమహాలక్ష్మిలాగా ఉన్న ఆమెను చూడగానే చేష్టలుడిగిపోయాడు.

''ఏమీ ఆశించకుండా చేసుకుంటానంటున్నారు. నిజమేనా?'' అడిగింది చిరునవ్వుతో.

''నాకు పైసా అక్కరలేదు' గుటకలు మింగాడు కిషోర్.



## ప్రభుదేవా హిందీ డైరెక్షన్

డాన్స్ డైరెక్టర్ నుంచి హీరోగా మారి 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' సినిమాతో దర్శకుడయిన ప్రభుదేవా సక్సెస్‌కి మరో పేరుగా నిలిచాడు. ఇప్పుడు తొలిసారిగా ఓ హిందీ చిత్రాన్ని కూడా డైరెక్ట్ చేయబోతున్నాడు. బోనీకపూర్ నిర్మాతగా సల్మాన్ ఖాన్ నటించే ఓ హిందీ చిత్రానికి ప్రభుదేవా తనే కథని సమకూరుస్తూ దర్శకత్వం వహించబోతున్నాట్ట. దీంతో ఆలిండియా లెవెల్లో డైరెక్టర్‌గా కూడా తన సత్తా ఏంటో ప్రభుదేవా నిరూపించుకోబోతున్నాడన్నమాట. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభమవుతుంది.

''కిషోర్‌గారు- ఆశించడం అనేది ఒక ధనం మాత్రమే కాదు మనకు లేని దాన్ని ఇతరుల నుంచి ఆశిస్తాం'' చెప్పింది తాపీగా మాధవి.

''అయ్యో! నాకు లేనిది ఏముంది కనుక? అర్థం కాలేదు. నాకు అన్నీ ఉన్నాయి' చెప్పాడు ఆలోచిస్తూ.

''ఒక్క అందం తప్ప!'' మాధవి నిర్మొహమాటంగా చెప్పింది.

''యూ మీన్.. నాకు అందం లేదా?'' తడబడిపోయాడు తన సూటువంక చూసుకుంటూ.

''అలంకరణ సహజ శోభను పెంచుతుందే కాని నిజమైన అందం ఇవ్వలేదు, నేను అందగత్తెను అనే కదా మీరు యాభై లక్షల కట్నం కూడా వద్దనుకుంది. అదే నాకు కొంచెం అందం తగ్గినా మీరు అంత త్యాగం చేయగలరా కిషోర్ బాబుగారు!'' వ్యంగ్యంగా అడిగింది మాధవి.

''అట్లాని కాదు, నువ్వు నాకు బాగా నచ్చావు'' చెప్పాడు తలొంచుకుని.

''ఆ నచ్చడానికి కారణాలు ఆలోచించండి'' మాధవి చెప్పింది అతనికి మంచినీళ్లు అందిస్తూ. ''అయినా మా అన్నయ్యకు పెళ్లయ్యేదాకా నేను చేసుకోదల్చుకోలేదు. పెద్దవాడు వాడుండగా నాకు పెళ్లేంటి? మావాళ్లకు బుద్ధిలేదు''

''సరే! మీ అన్నయ్యకు పెళ్లయ్యేదాకా నన్ను వెయిట్ చేయమంటారా? ఇప్పటికే మావాళ్లు నాకు పెళ్లి ఆలస్యం అయిపోయిందని ఒకటే గోల పెడుతున్నారు'' నిరాశగా అడిగాడు.

''అది మీ ఇష్టం! కచ్చితంగా చెప్పలేను. ఆరోజు పరిస్థితుల బట్టి నిర్ణయించుకుందాం. ఛాయిస్ ఈజ్ ఓపెన్! మీకు నాకంటే మంచి అందగత్తె దొరకొచ్చు. లేదా నాకు మీ కంటే మంచి ఐశ్వర్యవంతుడు దొరకొచ్చు'' కుండబద్దలు కొట్టినట్టు చెప్పింది.

కిషోర్‌బాబు ఆ మాటలకు షాక్ తిని తనకోసం క్యూలో వున్న మొదటి అమ్మాయిని చేసేసుకున్నాడు.

ఇలా వచ్చినవన్నీ పోతుండగా- ప్రపంచ వింతలాగా ఆమె అన్నయ్యకు పెళ్లి కుదిరింది తిరుపతిలో.

సంతోషంగా పెళ్లి చేసుకుని తిరిగి వస్తుండగా బస్సు బోల్తా కొట్టింది. ఎవరికీ ఏమీ కాలేదు కానీ మాధవికి మొహం మీద దెబ్బలు తగిలాయి. అవి మానడానికి రెండు నెలలు పట్టింది. కానీ మచ్చలుండిపోయాయి వికారంగా.

ఆ తరువాత అలర్జీ పట్టుకుంది. ఎన్నో మందులు వాడింది. ఎలర్జీ అయితే కొంచెం తగ్గింది కానీ మందుల రియాక్షన్ వలన బాగా లావైపోయింది.

నరహరి ఆమె కోసం సంబంధాలు వెతకసాగాడు.

కానీ వచ్చిన పెళ్లికొడుకులు ఆమెను చూసి పారిపోతున్నారు.

''మా ఇంట్లో గుమ్మాలు చాలా చిన్నవండి బాబు. ఇప్పుడు వాటిని వెడల్పు చేయడం మావల్ల కాదు'' అని ఒకతను పారిపోతే-

''నేను బక్కగా వుంటాను. ఆమె చెయ్యి పొరపాట్న నా మీద పడితే పచ్చడైపోతాను'' అని ఇంకోడు అధైర్యపడ్డాడు.

''అయినా ఈ వయసులో ఈమెకు పెళ్లి ఎందుకు?'' అని కొందరు ''వికారంగా వుంది'' అని కొందరు వ్యాఖ్యానించారు.

కాలేజీ రోజుల్లో వెంటబడ్డవాళ్లు కూడా ఇప్పుడు ఆమె కన్పించినా పని వున్నట్టు పారిపోతున్నారు.

నరహరి, లక్ష్మీదేవమ్మలకు ఆమె గుండెల మీద కుంపటిలా తయారైంది. వదినమ్మ ఆండాళ్లు తరచూ ఆమెకు పనులు చెప్పటం- తన పిల్లల్ని ఆడించమని, ఎత్తుకోమని డ్యూటీలు వేస్తున్నది.

ఇప్పుడు మాధవిని ఎవరి చూపు వెంటాడడం లేదు.

గతం మటుకు గుర్తొచ్చి తను తప్పు చేశానని చింతిస్తూ వుంటుంది. ☆